06ATP27_06ATP27.qxd 11-05-2023 PM 10:40 Page 1



# ప్రజలను అణచాలని చూస్తే తిరుగుబాటు వస్తుంది

**- వైకాపా నేత ఇంటి కోసం పేదల ఇళ్లు కూలుస్తారా**
**- పోట్లమర్రి ఘటన ఎంఎల్ఏకు కనిపించదా**
**- టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం విమర్శ**



బాధితునితో కలసి ఆర్డీఓ తిప్పేనాయక్‌ను కలసి వివరిస్తున్న పరిటాల శ్రీరాం

**బత్తలపల్లి, మే 11 ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారులను అడ్డంపెట్టుకుని అధికారంలో వున్నామన్న ధీమాతో పేద ప్రజలను అణచి వేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాం హెచ్చరించారు. మండలంలోని పోట్లమర్రి గ్రామంలో వైకాపా నేత హనుమంతురెడ్డి ఇంటికి రోడ్డు వేయాలని బలహీన వర్గాలకు చెందిన ఓబిళేషు కొట్టంను పాక్షికంగా తొలగిచడంతో బాధితుడు ఆత్మహత్యాయత్నం చేయగా విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరాం గ్రామానికి చేరుకుని బాధితునికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరాం మాట్లాడుతూ గతంలోనూ కొట్టంను కూల్చేందుకు ప్రయత్నించగా బాధితుడు రెవెన్యూ అధికారులకు, పోలీసులకు చెప్పినా ఫలితం లేదన్నారు. కోర్టుకు వెళితే కేసు కట్టారన్నారు. అయినా మరోసారి దౌర్జన్యంగా కొట్టం కూల్చి రోడ్డు వేయాలని ప్రయత్నించడం ఎంతవరకు సబబన్నారు. ప్రభుత్వం వుందికదాని పేదలను అణచివేయాలని చూస్తే వారిలో తిరుగుబాటు మొదలవుతుందన్నారు. అధికారులు కూడా పాలక వర్గ నాయకులకే మద్దతు తెలపడం సిగ్గుచేటన్నారు. మరో సంవత్సరం ఆగితే వైకాపా నాయకుని వంటింట్లో నుండి రోడ్డు వెళుతుందని హెచ్చరించారు. ఎక్కడో గుజరాతులో వుండి ఉద్యోగాలు చేసుకుంటున్న వారిపై కూడా వైకాపా నాయకులు చెప్పినట్లు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళితే న్యాయం జరుగుతుందనే మాట పక్కనపెడితే తమకు అన్యాయం జరుగుతుందన్న భావన ప్రజల్లో వచ్చిందని అన్నారు. ప్రజలను అణచివేయాలని చూసినపుడే ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటారేమోననే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు రెవెన్యూ, పోలీసులే కారణమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడి విషయాలో మాట్లాడే ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ధర్మవరానికి కూతవేటు దూరంలో వున్న పోట్లమర్రిలో జరుగుతున్న ఈ దౌర్చన్యం గురించి తెలియదా అని ప్రశ్నించారు. వైసిపి నాయకులకు ఆయనే వత్తాసు పలుకుతున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూఅధికారులు స్పందించి బాధితులకు న్యాయంచేయకపోతే ప్రైవేటుకేసులు వేయడానికికూడా వెనుకాడబోమని హెచ్చరించారు. అంతకు ముందు బాధితుని స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి బండలు పాతించారు. అనంతరం బాధితులతో కలసి ధర్మవరం ఆర్డీఓ తిప్పేనాక్‌ను కలసి గ్రామంలో పరిస్థితిని వివరిచారు. బాధితులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సంఘటనపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హమీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సురేంద్రనాయుడు, ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బిడ్డింగులు వేయండి

**- అవగాహన కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని- తాత్కాలిక భవనాలు నిర్మించుకొని సబ్ లీజులకు ఇచ్చుకోవచ్చని వెల్లడి**



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.అదోని

**ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్‌కు పక్కనవున్న ఆర్టీసీ ఖాళీ స్థలాలను 15 సంవత్సరాలు లీజుకు పొందడానికిగాను ఆసక్తిగల వ్యాపారులు బిడ్డింగులు దాఖలు చేయాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆదోని సూచించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్‌లోని డిపో మేనేజర్ కార్యాలయంలో గురువారం ఉదయం కడప ఈడీ కార్యాలయం డిప్యూటీ మేనేజర్ (కమర్షియల్) రమేష్‌బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) సురేంద్రబాబు, స్థానిక డిపో మేనేజర్ బాలాజీ దయాల్‌తో కలిసి వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని మాట్లాడుతూ ఆర్టీసీ స్థలాన్ని రెండు భాగాలుగా 1,756 చదరపు గజాలు, 3,462 చదరపు గజాలుగా విభజించి బిడ్డింగులను ఆహ్వానించడం జరిగిందన్నారు. బిడ్డింగులను ఈనెల 23వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం రెండు గంటల వరకు కడపలోని బస్‌స్టేషన్ పక్కలగల ఆర్టీసీ ఈడీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాక్సుల్లో దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. మధ్యాన్నం 3 గంటలకు బాక్సులు తెరిచి ఎక్కువ కోడ్ చేసిన వారికి ఖరారు చేయడం జరుగుతుందన్నారు. లీజుకు పొందిన స్థలాల్లో శాశ్విత భవనాలు కాకుండా తాత్కాలిక ప్రాతిపదికన గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్, సెకెండ్ ఫ్లోర్ మాదిరి భవనాలు నిర్మించుకొని వాటిని సబ్ లీజులకు ఇచ్చుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. లీజుకు తీసుకున్న స్థలాల్లో ట్రాన్స్‌పోర్టు, పార్శిల్ సర్వీసులు, చట్టబద్ధంకాని, నిషేదించబడిన వ్యాపారాలు కాకుండా ఇతరత్రా వ్యాపారాలు ఏవైనా పెట్టుకోవచ్చని సూచించారు. నిబంధనల మేరకు లీజు మొత్తాన్ని 5శాతం మేర పెంచడం జరుగుతుందని లీజు కాలం ముగిసిన తరువాత వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న భవనాలను తొలగించుకొని ఖాళీ స్థలాన్ని ఆర్టీసీకు అప్పగించాల్సి ఉంటుందని ఆర్ఎం వారికి వివరించారు.

# శత జయంతి ఉత్సవాలను గుర్తు పెట్టుకునే విధంగా నిర్వహించాలి

**- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు**



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

**అగళి, మే 11 ప్రభాతవార్త :** 17వ తేది ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను మడకశిర యాదవ కళ్యాణ మండపంలో నిర్వహిస్తారని ఆ కార్యక్రమాన్ని చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించాలని మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అన్నారు. అందులో భాగంగా గురువారం అగళి పుష్పాంజలి థియేటర్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్టీఆర్ మహానుభావుడని, యుగపురుషుడని, పేదలకు రూ.2కె కిలో బియ్యాన్ని అందించి చరిత్ర సృష్టించారని, మండల వ్యవస్థ రూ.50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్, ఉచిత జనతా వస్త్రాలు లాంటివి పేదలకు అందించారని ఆ మహానుభావుని శత జయంతి ఉత్సవాలను మనమంతా కలసి కట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ కారణ జన్ముడని, బిసిలకు రాజకీయంగా, ఆర్థికంగా ఈ రోజు ప్రాధాన్యత ఇస్తున్నారంటే అది ఎన్టీఆర్ తీసుకున్న చొరవ అని, వారి ఆశయాలను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జడ్పిటిసి ఉమేష్, డా.కృష్ణమూర్తి, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిసి సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మల్లిక, మల్లేష్, సర్పంచు లింగరాజు, మాజీ సర్పంచు లింగరాజు, నాయకులు షౌకతలి, సుబ్బరాయుడు, మల్లికార్జున, గోపాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ నృసింహుని

# అశ్వవాహనోత్సవం

**-ఉత్సవంలో పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం**



అశ్వవాహనోత్సవం జరుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, మే 11 ప్రభాత వార్త :** మండల పరిధిలోని పెన్న హోబిళంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం బహుళ షష్ఠి గురువారం సాయంత్రం శ్రీ నారసింహుని అశ్వవాహనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతేకంగా అలంకరించిన శ్రీ నృసింహస్వామివారి ఉత్సవమూర్తిని అశ్వవాహనంపై కొలువుదీర్చిగా మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ శ్రీవారు ప్రధాన ఆలయం చుట్టూ విహరించారు. ఉదయం సుప్రభాతం, అభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి, సత్యనారాయణస్వామి, ఉత్సవ ఉభయ దాతలు ఉరవకొండకు చెందిన అంగదాల నారాయణస్వామి, అంగదాల అంజనేయులు, అంగదాల అభినయ్, గాజుల నాగరాజు తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

# నూతన రథం తయారీకు అంచనాలు సిద్ధం చేయండి..!

**-ప్రభుత్వం లేదా టీటీడీ మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తా-శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ ఈఓకు సూచించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**



శ్రీ లక్ష్మినరసింహస్వామిను దర్శించుకొంటున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి నూతన రథం తయారీకు ప్రస్తుత ధరల మేరకు ఎంత నిధులు అవసరమ వుతాయో కచ్చితమైన అంచనాలు రూపొందించి తనకు ఇవ్వాలని ప్రభుత్వం, టీటీడీ పెద్దలు, అధికారులతో మాట్లాడి భక్తులిచ్చిన విరాళాలు పోను రథం తయారీకు అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్‌కు సూచించారు. గురువారం ఉదయం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. ఎమ్మెల్సీ ఆలయానికి చేరుకోగానే ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శ్రీవారి దర్శనం అనంతరం ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి నూతన రథం తయారీలో ఆలస్యం జరుగుతుండటంపై ఈఓతో ఆరా తీశారు. భక్తులిచ్చిన విరాళాలే 80 లక్షల వరకు ఉన్నాయని అలాంటప్పుడు రథం తయారీ ప్రారంభించకపోవడంపట్ల భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారని రథం తయారీకు కలపలేదు..ఇంకా నిధులు సమకూరాలని ఇంకెంతకాలం వాయిదా వేస్తూ వస్తారని ప్రశ్నించారు. వెంటనే రథం తయారీకు అంచనాలు తయారు చేయించి తనకు ఇస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఇతర మంత్రులు, టీటీడీ ఛైర్మెన్ వై.వి.సుబ్బారెడ్డి తదితరులతో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయించడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ వెంట వైసీపీ నాయకులు ఆమిద్యాల చెన్నారెడ్డి, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, అర్జున్, హనుమంతు, సత్యప్ప, తిరుపాల్, ఎర్రిస్వామి ఉన్నారు.

# సమన్వయంతో పనిచేసి తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

**- పీఏబీఆర్, సత్యసాయి పథకాల నిర్వహణలో లోపాలు కలెక్టర్ దృష్టికి**
**- ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**
**- విద్యుత్‌శాఖ అధికారులతో త్వరలో ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని వెల్లడి**

**ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాప్రతినిధు లతో సమన్వయం చేసుకొని ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు తాగునీటి సమస్యలను అందుబాటులోవున్న వనరులతో ఎప్పటిక ప్పుడు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. ఉరవకొండ పట్టణంలో దాదాపు నెలరోజు లుగా వారం పది రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా జరుగుతుండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుండటంపై గురువారం మధ్యాన్నం ఆయన పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్ తదితరులతో కలిసి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమీదా, సైట్ ఇంజనీర్ దాక్షాయణి, జల్‌జీవన్ మిషన్ సూపర్‌వైజర్ పరమేష్, పీఏబీఆర్ నీటి పంపింగ్ సూపర్‌వైజర్ బాబునాయక్, నింబగల్లు స్కీమ్ సబ్ కాంట్రాక్టర్ మహానందరెడ్డితో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పీఏబీఆర్, నింబగల్లు స్కీముల్లో నీరు పుష్కలంగా ఉన్నా నీటి సమస్య ఎందుకు ఉత్పత్తి అవుతోం దని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పీఏబీఆర్ పంప్‌హౌస్ లో మోటార్ల సామర్థ్యం పెరుగకపోవడం, జలజీవన్ మిషన్ పనులు కాంట్రా క్టర్లకు బిల్లులు చెల్లింపులులేక ఆగిపోవడంవల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నా యని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. తాగునీటి స్కీమ్‌లకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేసే వ్యవస్థ ఉన్నా అందుకు తగ్గట్టు సరఫరా ఉండటం లేదని దీంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయ న్నారు. దీంతో స్పందించిన వై.విశ్వేశ్వరరెడ్డి నీటి సమస్యను శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని ఒకరి తప్పులను మరొకరు ఎత్తి చూపుకొంటూ కాలం వెళ్లదీయడం సరైంది కాదని ప్రధానంగా విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు ప్రజాప్రతినిధులతో కలిసి కనీసం వారం, 15 రోజులకు ఒకసారైనా సమావేశమై చర్చించుకొంటే తాగునీటి సమస్యల పరిష్కారం సులభతరమై ప్రజలకు కష్టాలు తొలగుతాయన్నారు. విద్యుత్ అధికారులతో ఒకసారి ప్రత్యేక సమీక్ష నిర్వహించడమే కాకుండా సమస్యలను కలెక్టర్ దృష్టికి, 3 రోజుల పర్యటనకు వస్తున్న మంత్రి దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ కుళ్లాయప్ప, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర నారాయణ



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర నారాయణ

**రొద్దం,మే 11, ప్రభాతవార్త:** మండలంలోని గోనిమూకల పల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్సీపి కార్యకర్త డిష్ చంద్రశేఖర్ తల్లి రత్నమ్మ మృతి చెందారు.విషయం తులుసుకోని వారి నివాసం వద్దకు చెరుకొని భౌతిక దేహానికి పుల మాల వేసి నివాళులు అర్పించి,కుటుంబసభ్యులరు పరామర్శించారు.అనంతరం రొద్దం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త పోలేపల్లి గంగాధర్ మృతి చెందారని వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుదున్నారని తెలిసి వారి నివాసం వద్దకు చేరుకోని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10వేల రూపాయలను అర్థిక సాయ ం అందించారు. అదేవిదంగా రొద్దం మండలం కంచి సముద్రం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త క్రిష్టప్ప మృతి చెందారని వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుదున్నారని తెలిసి వారి నివాసం వద్దకు చేరుకోని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 20వేల రూపాయలను అర్థిక సాయ ం అందించారు. రొద్దం మండలం శ్యాపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ అన్న రంగప్ప మృతి చెందారు. విషయం తెలుసుకొని వారి నివాసం వద్దకు చేరుకొని భౌతిక దేహానికి పుల మాల వేసి నివాళులు అర్పించి,కుటుంబసభ్యులరు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా రెజ్లర్లకు దేశమంతా అండగా నిలవాలి

**- వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీను తక్షణమే అరెస్టు చేయాలి**
**- విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

**ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త :** లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్లకు దేశమంతా అండగా నిలవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో గురువారం మధ్యాన్నం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సి.జాఫర్ మాట్లాడుతూ మహిళా రెజ్లర్లను లైంగికంగ వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెజ్లర్లపై ఎంపీ లైంగిక వేధింపుల ఆరోపణలు దేశ వ్యాప్తంగా దుమారం రేపగా రెజ్లర్లు ఆందోళనలు చేస్తున్నా పోలీసులు ఇప్పటివరకు సదరు ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. ఎంపీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రెజ్లర్లు సుంప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు నోటీసులు కూడా జారీ చేసిందని, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం రెజ్లర్లు చేసిన ఆరోపణలు తీవ్రమైనవని పేరొ ్కంటూ ఢిల్లీ పోలీసులు, ఢిల్లీ ప్రభుత్వం నుండి ప్రతిస్పందన కూడా కోరిందన్నారు. లైంగిక వేధింపులపై వీడియో రికార్డ ింగులు ఉన్నా మహిళా రెజ్లర్లు వేధింపులకు గురయ్యారని అధారాలున్నా ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని పోలీసులను సుప్రీం కోర్టు కూడా ప్రశ ్నించిందన్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ గౌరవాన్ని పెంచిన మల్ల యోధులకు అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘం, భారతీయ మహిళా జాతీయ సమైఖ్య, అఖిల భారత సంస్క ృత, సాంస్క ృతిక సంఘటన్, ఆన్‌ల ఇండియా అగ్రగామి మహిళా సంఘటన్ సంఘీభావం ప్రకటించాయన్నారు. అంతే కాకుండా రైతు వ్యతిరేక చట్టాలపై పోరాటం సాగించిన సంయుక్త కిసాన్ మోర్చ కూడా వారికి బాసటగా నిలిచిందని సి.జాఫర్ పేర్కొన్నారు. స్త్రీను దేవతగా పూజించే భారతీయ సంస్కృతికి తీరని అప్రతిష్ట వాటిల్లినప్పటికీ ప్రధాని మోడీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గర్హనీయమన్నారు. కామన్‌వెల్త్ పోటీల్లో పతకాలను సాధించిన క్రీడాకారులు న్యాయం కోసం వీధులెక్కి పోరాటం చేసే పరిస్థితి రావడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి ఎంపీను అరెస్టుచేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సి.జాఫర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, నాగరాజు, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, ఉరవకొండ తాలుకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, నాయకులు రమేష్, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం నందు అన్నదానం

**రొద్దం,మే 11,ప్రభాతవార్త:** పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు గిరీష్ స్వామి అధ్వర్యంలో మాల ధరించిన స్వాములకు 45వ రోజు రొద్దం పశువైద్య సహాయకులు కే.రామాంజనేయులు దంపతులు అన్న దానమునకు సహాయసహకారాలు అందించారు.ఈ సందర్బంగా అర్చకులు గిరీష్ స్వామి మాట్లాడుతూ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక పెద్ద అంజనేయ స్వామి మాలను ధరించడం ద్వీతీయ సంవత్సరం అంజనేయ స్వామి మాలను బాలికలు,యువతి,యువకులు.వృద్ధులు భక్తి శ్రద్ధలతో ధరించి 48 రోజులు దేవాలయంలో నిష్టతో,నియమాలను పాటిస్తూ వసతులను ఏర్పరుచుకోని అనంతరం తీర్థయాత్రలో భాగంగా కర్ణాటకలోని ప్రసీద్ధి అంజనేయ చేత్రాలను ప్రముఖ దేవాలయాలను,మఠాలను దర్శించి మాలదారణ కార్యక్రమం ముగిస్తారు అన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన ధర్మవరం డిఎస్పీ



ఎస్పీకి పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

**ధర్మవరం,మే 11,ప్రభాత వార్త:** సత్య సాయి జిల్లా ధర్మవరం నూతన డిఎస్పీగా పదవి భాధ్యతలుచేపట్టిన శ్రీనివాసులు,సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని మర్యాద పూర్వ ంగా కలిశారు. పుట్టపర్తి ఎస్పీ కార్యలయం లో కలసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటివల చేపట్టిన డిఎస్పీల సాధారణ బదిలీలలో ఆయన ధర్మవరం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతమైన ధర్మవరం డివిజన్ పరిధిలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని ఎస్పీ మాధవరెడ్డి డిఎస్పీ శ్రీనివాసులకు సూచించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**అమరాపురం,మే 11,ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎండిఓ మునిస్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,జిల్లా పరిషత్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతితో,ప్రగతి నివేధికతో సమావేశంకు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.అయితే ప్రభుత్వం 50 శాతం మహిళలకు రిజర్వేసన్ అమలు చేసి చట్ట సభలకు ఎంపిక అయ్యే విధంగా ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారు.అందులో బాగంగా స్థానికంగా సర్పంచ్‌లుగా,ఎంపిటిసిలుగా మహిళలు ఎంపికైనారు.ప్రస్తుతం మహిళల యేక్క ప్రధాన్యతను గుర్తించి మహిళా ప్రజా ప్రతినిధులను సమావేశాలకైనా హాజరయ్యే విధంగా కృషి చేయాల్సిన అవసరముంది.అమరాపురం ఎంపిడిఓగా సమస్యలను పరిస్కరించే సత్తా కలిగిన అధికారిగాను ఎల్ల వేలలా ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా గుర్తింపు పోందిన ఎంపిడిఓ మునిస్వామి తమరైన పురుష ప్రజా ప్రతినిదులతో పాటు,మహిళా ప్రజా ప్రతినిదులు హాజరయ్యే విధాంగా చోరవ తీసుకొని జగన్ అమలు చేసిన మహిళలకు కల్పించిన రిజర్వేసన్‌కు న్యాయం జరిగిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది.

# రైతు పొలాలకు మంచి మట్టి

**- కేవలం ట్రాక్టర్‌కు రూ.30 మాత్రమే.. !**



చెరువులో మట్టిని తోలుతున్న దృశ్యం

**అగళి, మే 11 ప్రభాతవార్త :** మదర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతుల పొలాలకు మంచి మట్టిని తోలుతున్నట్లు దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచు డైరెక్టర్ కల్లప్ప అన్నారు. రైతులు ట్రాక్టర్ బాడుగకు ఒక లోడుకు కేవలం రూ.30 చెల్లిస్తే వారి పొలాల్లోకి మట్టి చేరుతుందుని, మంచి మట్టితో మంచి దిగుబడి, మంచి పంటలు పండి రైతులు వృద్ధి చెందవచ్చని ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని మదర్ ఎన్జీఓ సంఘం మేనేజర్ ఎమ్మారస్ ఆరాధ్య అధ్య అన్నారు.

# 15న హరిజన హాస్టల్ ఆవరణంలో జరిగే సమావేశానికి తరలిరండి

**-కరపత్రాలు విడుదల చేసిన హరిజన నాయకులు**



కరపత్రాలు విడుదల చేస్తున్న హరిజన నాయకులు

**ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త :** ఈనెల 15న ఉరవకొండలోని హరిజన హాస్టల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన భారీ సమావేశానికి తాలుకాలోని హరిజనులు పెద్దఎత్తున తరలిరావాలని హరిజన నాయకులు పిలుపునిచ్చారు. గురువారం వారు స్థానిక హాస్టల్ ఆవరణంలో సమావేశం కరపత్రాలను విడుదల చేశారు. హరిజన హాస్టల్ స్థలాన్ని పరిరక్షించుకోవడానికి వెబ్‌ల్యాండ్‌లో హరిజనులు ఎవరి పేరుతో లింక్ చేయాలో నిర్ణయం తీసుకోవడానికి మూడు మండలాల నుంచి కమిటీలు ఏర్పాటు చేయడానికిగాను ఇదివరకే నిర్ణయించడం జరిగిందన్నారు. 15న జరిగే సమావేశంలో కమిటీలు ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హరిజన హాస్టల్ పరిరక్షణ సంఘం సభ్యులు యం.ఎర్రిస్వామి, మాజీ సీడీపీఓ యం.రామాంజినమ్మ, పాల్తూరు ఆనంద్‌రాజు, నింబగల్లు మీనుగ గోపాల్, చాబాల సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, సుభాష్, ఎల్లన్న, గోవిందు, వెంకటేశులు, రాజేష్, ఓబులేసు, వరప్రసాద్, మధు, ప్రసాద్, ఎర్రిస్వామి, ఆనంద్, శ్రీరాములు, ఇజ్రాయిల్, రంగన్న, రామకృష్ణ, వన్నూరుస్వామి, రమేష్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెన్నహోబిళంలో గ్యాస్ సిలెండర్‌కు నిప్పంటుకొని చెలరేగిన మంటలు

**-అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది, తృటిలో తప్పిన ఘోర ప్రమాదం**



వంట చేస్తుండగా మంటలు చెలరేగిన దృశ్యం

**ఉరవకొండ, మే 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో గురువారం తృటిలో ఘోర అగ్నిప్రమాదం తప్పింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చిన నాగరాజు కుటుంబం నర్సరీకు సమీపంలో గుడారం వేసుకొని శ్రీవారికి దాసంగం పెట్టడానికి వంట చేస్తుండగా గ్యాస్ సిలెండర్‌కు నిప్పంటుకొని ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ ఒక్కసారిగా అలజడి నెలకొనగా సిలెండర్ పేలుతుందేమోనని భక్తులు పరుగులు తీశారు. అయితే నాగరాజు స్థానికుల కొందరి సహాయంతో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించగా సమాచారం అందుకున్న అగ్నిమాపక వాహనం ఘటనా స్థలానికి చేరుకొని మంటలు వ్యాప్తి చెందకుండా అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అక్కడి పరిస్థితిని సీఐ వి.హరినాథ్ సిబ్బందితో పర్యవేక్షించారు.

# అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టండి

**- ఎమ్మెల్యేమాల గుండ్ల శంకర్‌నారాయణకు వినతి**



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న దళిత సంఘాల నాయకులు

**పెనుకొండ, మే 11 ప్రభాతవార్త :** వినుకొండ నగర పంచాయితీ అంబేద్కర్ భవన్ నిర్మాణం చేపట్టండి అని ఎమ్మెల్యే మాలగుండ్ల శకంర్ నారాయణకు గురువారం దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల దళిత విద్యార్థులు, నిరుద్యోగులు ఉన్నత స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో భూమి సేకరించి భవన నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేని కోరారు. తప్పకుండా డిమాండ్ నెరవేరుస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, వెంకటేషులు, దండోరా రామాంజినేయులు, సూరి, రవికుమార్ సీఎం, సుధాకర్, కొల్లాప్ప కదిరప , నరసింహులు, మల్లికార్జున, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన మాజి మంత్రి



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**కంబదూరు,మే 11,ప్రభాతవార్త:** మండలం ఎస్సీ,ఎస్టీ జేఏసి మండల అధ్యక్షుడు ములకనూరు డాబా రమేష్ సోదరుడు కుమార్తె లక్ష్మి, నేతాజీల వివాహానికి టీడీపీ నేత మాజీ మంత్రి పరిటాల సునీత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ దృశ్యం

**కంబదూరు,మే 11,ప్రభాతవార్త:** మండల ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు డాబా రమేష్, ఉపాధ్యక్షులు కురాకులపల్లి గోపాల్,జక్కిరెడ్డిపల్లి నరసింహులు,ప్రధానకార్యదర్శి ఒంటారెడ్డి పల్లి నాగరాజు,కార్యదర్శులు బాలు,నాగరాజు,గురు, యువజన అధ్యక్షులు హరి,సభ్యులు తిమ్మన్న,రామాంజనేయులను కమిటీగా ఏన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డాబా రమేష్,ప్రధానకార్యదర్శి ఒంటారెడ్డిపల్లి నాటరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బాధ్యతను కల్పించిన ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఎసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరికి ధన్యవాదాలు తెలిపారు.ఎస్సీ.ఎస్టీ లపై జరుగుతున్న అన్యాయాలపై పోరాడుతామన్నారు.

